# పనిచేసే ప్రభుత్వానికి అండగా నిలవండి

- నియోజకవర్గ ప్రగతికి కృషి చేసే లక్ష్మారెడ్డిని గెలిపించండి
- ఇంటింటి ప్రచారం చేపట్టిన ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి కూతురు స్ఫూర్తి
- వాడవాడలో విస్తృతంగా బీఆర్‌ఎస్ శ్రేణుల ప్రచారం



అబ్దుల్‌కలాం కాలనీలో ప్రచారం చేస్తున్న స్ఫూర్తి

జడ్చర్లటౌన్, నవంబర్ 24 : ప్రజా సంక్షేమం కోసం పనిచేసే ప్రభుత్వానికి అండగా నిలవాలని బీఆర్‌ఎస్ జడ్చర్ల అభ్యర్థి, ఎమ్మెల్యే డాక్టర్ లక్ష్మారెడ్డి కూతురు స్ఫూర్తి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం జడ్చర్ల మున్సిపాలిటీ పరిధిలోని 7వ వార్డు గణేశ్‌నగర్, అబ్దుల్ కలాం కాలనీల్లో ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి కూతురు స్ఫూర్తి ఇంటింటి ప్రచారం చేశారు. గడపగడపకూ వెళ్లి బీఆర్‌ఎస్ మ్యానిఫెస్టో కరపత్రాలను పంచుతూ కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. మీ ఓటు జడ్చర్ల అభివృద్ధికి, ప్రజానాయకుడు లక్ష్మారెడ్డిని గెలిపించి నియోజకవర్గ ప్రగతికి సహకరించాలని కోరారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే పేద ప్రజలకు మరిన్ని సంక్షేమ పథకాలు అందుతాయని వివరించారు. అదేవిధంగా మున్సిపాలిటీ పరిధిలోని అన్ని వార్డుల్లో బీఆర్‌ఎస్ శ్రేణులు ప్రచారం చేశారు. కారు గుర్తుకు ఓటు వేసి బీఆర్‌ఎస్ అభ్యర్థి లక్ష్మారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. అలాగే శుక్రవారం ప్రత్యేక ప్రార్థనల అనంతరం పట్టణంలోని అన్ని మసీదుల వద్ద బీఆర్‌ఎస్ నాయకులు ముస్లింలను కలిసి బీఆర్‌ఎస్ పార్టీని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ దోరేపల్లి లక్ష్మి, సంగీత నాటక అకాడమీ మాజీ చైర్మన్ బాద్మి శివకుమార్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పిట్టల మురళి, కౌన్సిలర్లు, బీఆర్‌ఎస్ మైనార్టీ నాయకులు పాల్గొన్నారు.

## లక్ష్మారెడ్డికే మా మద్దతు

కరోన సమయంలో ఆదుకున్న జడ్చర్ల ఎమ్మెల్యే లక్ష్మారెడ్డికే మా మద్దతు అంటూ ప్రైవేటు స్కూల్‌బస్సు డ్రైవర్లు ప్రకటించారు. శుక్రవారం ప్రైవేటు స్కూల్ బస్సుల డ్రైవర్లు ఎమ్మెల్యే లక్ష్మారెడ్డిని కలిసి తమ మద్దతును ప్రకటించారు. కారు గుర్తుకు ఓటు వేసి గెలిపిస్తామన్నారు.

## ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరిక

జడ్చర్ల మండలం ఉదండాపూర్ గ్రామానికి చెందిన 20మంది బీజేపీ కార్యకర్తలు ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై బీఆర్‌ఎస్‌లో చేరుతున్నామని పార్టీలో చేరిన వారు తెలిపారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారందరికీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి గులాబీ కండువాలు కప్పి స్వాగతించారు.



24వ వార్డులో ప్రచారం చేస్తున్న కౌన్సిలర్ ప్రశాంత్‌రెడ్డి

## లక్ష్మారెడ్డిని గెలిపించండి

జడ్చర్ల, నవంబర్ 24 : జడ్చర్ల మండలంలోని ఆయా గ్రామాల్లో బీఆర్‌ఎస్ నాయకుల ఎన్నికల ప్రచారం జోరందుకున్నది. ఈ సందర్భంగా బీఆర్‌ఎస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు, బీఆర్‌ఎస్ మ్యానిఫెస్టోలోని అంశాలను ప్రజలకు వివరిస్తూ ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నారు. గతంలో ఎన్నడూ చేయని విధంగా ఈ పదేళ్లలో బీఆర్‌ఎస్ ప్రభుత్వం, ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి గ్రామాల్లో ఎంతో అభివృద్ధి చేశారని అందుకే కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. కాంగ్రెస్, బీజేపీలకు ఓట్లు వేస్తే అభివృద్ధి ఆగిపోతుందన్నారు. మండలంలోని పోలేపల్లి, దేవునిగుట్టతండా బీఆర్‌ఎస్ నాయకులు తిరుపతిరెడ్డి, రాఘవేందర్‌గౌడ్, సర్పంచ్ రాములునాయక్ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించి లక్ష్మారెడ్డికి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. గొల్లపల్లిలో గ్రామ సర్పంచ్ రాజేశ్వర్‌రెడ్డితోపాటు బీఆర్‌ఎస్ నాయకులు ప్రచారం చేశారు. జడ్చర్ల మున్సిపాలిటీలోని 24వ వార్డులో కౌన్సిలర్ కోట్ల ప్రశాంత్‌రెడ్డి ఆధ్వర్యంలో కాలనీల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అదేవిధంగా జడ్చర్లలోని 19వ వార్డు నిమ్మబావిగడ్డ ప్రాంతంలో జడ్చర్ల కోర్టు న్యాయవాదులు ఎమ్మెల్యే లక్ష్మారెడ్డికి మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు.



మొక్కలను నాటి నీరు పోసిన అధికారులు

## ప్రతి మొక్కనూ సంరక్షించాలి

మహబూబ్‌నగర్, నవంబర్ 24 : ప్రతిఒక్కరూ నాటిన మొక్కనూ వృక్షం చేసే బాధ్యతను తీసుకోవాలని శాసన సభ ఎన్నికల పరిశీలకులుగా జిల్లాకు విచ్చేసిన సాధారణ పరిశీలకుడు సంజయ్‌కుమార్ మిశ్రా, ఎన్నికల పరిశీలకుడు డాక్టర్ కుందన్‌యాదవ్, తేజస్వీ జిల్లా కేంద్రంలోని రోడ్లు భవనాల శాఖ అతిథి గృహంలో మొక్కలు నాటి నీరు పోశారు. ప్ర తిఒక్కరూ మొక్కలను నాటి సంరక్షించాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి శ్రీనివాస్ ఉన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

జడ్చర్లటౌన్, నవంబర్ 24 : జడ్చర్ల మండలం చిన్న ఆదిరాల గ్రామానికి చెందిన వడ్ల పాండుచారి(50) రోడ్డు ప్రమాదానికి గురై మృతి చెందాడు. స్థానికుల కథనం మేరకు మండలంలోని చిన్న ఆదిరాల గ్రామానికి చెందిన వడ్ల పాండుచారి శుక్రవారం గొల్లపల్లి గ్రామంలో నివాసముంటున్న తన కూతురి వద్దకు బైక్‌పై బయలుదేరారు. ఈ క్రమంలో గొల్లపల్లి-లింగంపేట గ్రామాల శివారులో టర్నింగ్ వద్ద బైక్ అదుపు తప్పి కింద పడ్డాడు. దీంతో అతనికి బలమైన గాయాలు తగలడంతో అక్కడిక్కడే మృతిచెందినట్లు గ్రామస్తులు తెలిపారు. ఈ విషయంపై జడ్చర్ల ఎస్సై చంద్రమోహన్‌ను వివరణ కోరగా లిఖిత పూర్వకంగా ఎలాంటి ఫిర్యాదు అందలేదని ఎస్సై చెప్పారు.

## వ్యక్తి ఆత్మహత్య

నవాబ్‌పేట, నవంబర్ 24 : మండలంలోని రుద్రారం గ్రామానికి చెందిన హరిజన్ శ్రీను(45) అనారోగ్య సమస్యలతో జీవితంపై విరక్తి చెంది ఆత్మహత్య చేసుకున్నట్లు హెడ్ కానిస్టేబుల్ సురేశ్‌బాబు తెలిపారు. హరిజన్ శ్రీను కొంత కాలంగా అనారోగ్యంతో బాధ పడుతున్నట్లు ఆయన తెలిపారు. కాగా ఇటీవల అనారోగ్య సమస్యలు అధికం కావడంతో జీవితంపై విరక్తి చెంది గురువారం పురుగుల మందు తాగాడు గమనించిన కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం జిల్లా దవాఖానలో చేర్పించగా చికిత్స పొందుతూ మృతి చెందినట్లు తెలిపారు. మృతుడి భార్య ఇందిరమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు హెడ్‌కానిస్టేబుల్ సురేశ్‌బాబు తెలిపారు.

## బాధిత కుటుంబానికి పరామర్శ

బాలానగర్, నవంబర్ 24 : మండలంలోని వీరన్నపల్లి తండాకు చెందిన మన్య(33) ఆకస్మికంగా శుక్రవారం మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి తనయుడు స్వరూణ్‌బాబు మృతుడి స్వగృహానికి చేరుకొని మృతదేహంపై పూలదండ వేసి నివాళులర్పించి, మృతుడి తల్లిని ఓదర్చారు. ఆయన వెంట బీఆర్‌ఎస్ యూత్ వింగ్ మండలాధ్యక్షుడు సుప్ప, ప్రకాశ్ ఉన్నారు.

# గ్రామాల్లో ముమ్మరంగా ప్రచారం

మిడ్జిల్, నవంబర్ 24 : బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, జడ్చర్ల లక్ష్మారెడ్డి తనయుడు స్వరణ్‌రెడ్డి మిడ్జిల్ మండలం దో నూర్, వెలుగొమ్ముల గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. తనదైన శైలిలో యువజన విభాగాన్ని కలుపుకొని ప్రచారంలో ముందుకెళ్తాన్నారు. జడ్చర్ల నియోజకవర్గాన్ని ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి చాలా అభివృద్ధి చేశాడు. ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజా సమస్యలను పరిష్కరించాడు. నియోజకవర్గాన్ని ఎంతో అభివృద్ధి చేశారని, మరింత అభివృద్ధి జరగాలంటే కారు గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యే లక్ష్మారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. అదేవిధంగా మండలంలోని కొత్తూర్‌లో బీఆర్‌ఎస్ నాయకులు బాలు, ప్రతాప్‌రెడ్డి ఇంటింటి ప్రచారం చేపట్టారు. తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ కారు గుర్తుకు ఓటు వేసి మరోసారి ఎమ్మెల్యే లక్ష్మారెడ్డిని గెలిపించుకోవాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు పాండు, ఎంపీపీ సుదర్శన్, జెడ్పీటీసీ శశిరేఖ, రైతుబంధు సమితి మండలాధ్యక్షుడు శ్రీనివాస్‌గౌడ్, రవికుమార్, పాండు, వెంకట్‌సాగర్, మన్యంరెడ్డి, రఘుపతిరెడ్డి, మన్యం, సుకుమార్, వరుణ్‌రాజు, చంద్రశేఖర్, బంగారు, భీమ్‌రాజు, ప్రేమ్‌కుమార్, జంగయ్య, రాములు, తిరుపతి, మాజీ సర్పంచ్ కృష్ణయ్య, మల్లేశ్ పాల్గొన్నారు.

### రాజాపూర్‌లో..

రాజాపూర్, నవంబర్ 24 : ఈనెల 30న జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో కారుగుర్తుకు ఓటేసి ఎమ్మెల్యే లక్ష్మారెడ్డిని గెలిపించాలని మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన బీఆర్‌ఎస్ నాయకులు ఎమ్మెల్యే లక్ష్మారెడ్డికి మద్దతుగా శుక్రవారం ఇంటింటికీ తిరిగి ఎన్నికల ప్రచారం చేపట్టారు. మండలకేంద్రంతోపాటు తిర్మలాపూర్, ఈద్గాన్‌పల్లి, మల్లెపల్లి, కల్లేపల్లి, ఖానాపూర్, ముదిరెడ్డిపల్లి, రాయపల్లి, గుండ్లపోట్లపల్లి, దోండ్లపల్లి, చొక్కంపేట, రాఘవాపూర్, కొర్రతండా, సింగమగూడతండాలో ఇంటింటికీ తిరిగి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పార్టీ నాయకులు బీఆర్‌ఎస్ పార్టీ మ్యానిఫెస్టోను ప్రజలకు వివరించారు. ఎమ్మెల్యే లక్ష్మారెడ్డికి ఓటేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు పాల్గొన్నారు.



మిడ్జిల్ : వెలుగొమ్ములలో ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి కుమారుడు స్వరణ్‌రెడ్డి

### నవాబ్‌పేటలో..

నవాబ్‌పేట, నవంబర్ 24 : మండలంలోని యన్మన్‌గండ్ల, నవాబ్‌పేట, కొల్లూరు, మల్లారెడ్డిపల్లి, రాంసింగ్ తండా, కోళ్లగుట్టతండా, లోకిరేవు తదితర గ్రామాల్లో శుక్రవారం బీఆర్‌ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు ఎమ్మెల్యే లక్ష్మారెడ్డికి మద్దతుగా ముమ్మరంగా ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా ఇంటింటి ప్రచారం నిర్వహించి కారు గుర్తుకు ఓటేసి లక్ష్మారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చందర్‌నాయక్, సర్పంచులు జయమ్మ, గోపాల్‌గౌడ్, సౌజన్య, నర్సింహానాయక్, సత్యం, యూత్ వింగ్ మండలాధ్యక్షుడు శ్రీను, నాయకులు లక్ష్మయ్య, హన్మంతు, రఘువీర్, రఘు, ఫాజిల్, రఘుగౌడ్, కోట్ల రాజేశ్, మణికంఠ, శంకర్‌నాయక్ పాల్గొన్నారు.

### బాలానగర్‌లో..

బాలానగర్, నవంబర్ 24 : మండల కేంద్రంతోపాటు పెద్దాయపల్లి, గాలిగూడ, చింతకుంటతండా, సురారం, మోతిఘణపూర్, పెద్దబాయితండా, బోడగుట్టతండా, తిరుమలగిరి, పెద్దరేవల్లి, నేరళ్లపల్లి తదితర గ్రామాల్లో శుక్రవారం ఎమ్మెల్యే అభ్యర్థి లక్ష్మారెడ్డి తరపున ఇంటింటి ప్రచారంలో బీఆర్‌ఎస్ నాయకులు మునిగిపోయారు. ఆయా గ్రామాల్లో కారు గుర్తుకు ఓటేసి ఎమ్మెల్యే లక్ష్మారెడ్డిని అధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు శ్రీనివాసరావు, మండల ఉపాధ్యక్షుడు సోమ్లానాయక్, సర్పంచ్ శంకర్, రమేశ్‌నాయ్‌యక్, తిరుపతి నాయక్, మండల కోప్షన్ సభ్యుడు జమీర్‌పాషా, నాయకులు లక్ష్మణ్ నాయక్, ప్రతాప్‌రెడ్డి, యాదిరెడ్డి, జగన్‌నాయక్, శ్రీనివాస్ గౌడ్, నర్సింహులు యాదవ్, జమీరుల్లా పాల్గొన్నారు.



రాజాపూర్ : చొక్కంపేటలో ప్రచారం చేస్తున్న మహిళలు



కొల్లూరులో ప్రచారం చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు



బాలానగర్ : మోతిఘణపూర్‌లో ప్రచారం చేస్తున్న నాయకులు